తా. రసభస్మము అభ్రకభస్మము వైక్రాంతభస్మము కాంతభస్మము తామ్రభస్మము వీనిని సమభాగములుగ ఖల్వములోనుంచి వీనికిసమముగ శుద్ధిచేసిన గంధకచూర్ణము శుద్ధిచేసిన జీడిగింజలచూర్ణము కలిపి జీడిచిత్తుంతైలముతో 1 దినము మర్దించి 2 గురిగింజలంత మాత్రలుచేసి యుంచుకొని దానికి నేలతాటిగడ్డలు 8 భాగములు చిత్రమూలము 8 భాగములు చెంగల్వకోష్ఠు 16 భాగములు పిప్పళ్ళు మోడి రెండేసిభాగములు వాయువిడంగములు 4 భాగములు మిరియాలు చేమదీర శొంఠి బ్రహ్మదండి యివి దినములొక్కొకభాగము యిటుల వీనినెల్లచూర్ణముచేసి దీనికి రెండింతలు బెల్లముకలిపి కర్షప్రమాణానుపానముతో సేవించిన అర్శస్సు ద్వంద్వార్శస్సు త్రిదోషార్శస్సు సాధ్యాసాధ్యార్శస్సులు హరించు.

## అభ్రక హరీతకీ.

శ్లో॥ [మాధవనిదానే] మృతాభ్రక పలాన్యష్టౌ లోహస్య
పంచకమ్। గంధకస్య పలంపంచ త్రిభిర్ద్విగుణమాక్షికమ్।
పథ్యాశతపలం యోజ్యం ధాత్రీఫలశతద్వయమ్। సర్వమేకత్ర
తచ్చూర్ణం జంబీరైర్భావయేద్దినమ్। భృంగీపునర్నవాద్రావైః
* కుమార్యైస్తగడసంయుతైః। భల్లాతవహ్నికోరంటైర్హస్తి
శుండీతులాంగలీ। క్షీరిణీజలకుంభీజప్రత్యేకం ప్రత్యహాందవైః
భావయేత్సప్తధాదిత్థం మధ్వాజ్యాభ్యాం విలోలయేత్।
స్నిగ్ధభాండే స్థితంఖాదేన్నిత్యం నిష్కద్వయాంద్వయమ్।
సిద్ధశాబరయోగోయం త్రిదోషార్శాం వినాశయేత్॥

తా. అభ్రకభస్మము 20 పలములు లోహభస్మము 5 పలములు శుద్ధిచేసిన గంధకము 5 పలములు స్వర్ణమాక్షికము 60 పలములు కరకబెరడు 100 పలములు ఉసిరికపప్పు 200 పలములు యిటుల వీనినెల్ల చూర్ణముచేసి నిమ్మపండ్లరసముతో 1 దినము భావనచేసి యెండించి పిదప గుంటగలగర గలిజేరు కలబంద బెల్లము జీడి పలుకులు చిత్రమూలము గోరింట హస్తిశుండి (యేనుగపిప్పళ్ళు) చన్నచెంగల్వ తరుణి (అడవిబ్రహ్మపాల) చేదానుగ అనువాని రసములలో ప్రతిదానిచే నొక్కొకదినము మర్దించి భావనచేసి తేనె నెయ్యికలిపి నేతితోమాగిన కుండలోబెట్టి ప్రతిదినము





2 నిష్కములయెత్తును సేవించుచుండిన త్రిదోషార్శస్సు హరించు. ఈ యోగము సిద్ధశాబరునిచే చెప్పంబడియె.

## అర్శోరోగములకు సూరణ వటకములు.

శ్లో॥ ఫలానిపంచపథ్యాయాః ఫలంమరిచకంతథా। పిప్పలీపిప్పలీ
మూలచవ్యచిత్రకనాగరమ్। ఫలవృద్ధిక్రమేణైవ యవక్షారం
ఫలత్రయమ్। సూరణస్యపలాన్యష్టౌ తథాభల్లాతకస్యచ। గుడే
నగుళికాంకుర్యాదక్షమాత్రప్రమాణకామ్। సాభక్షితాహ
రత్యర్శశ్చామ్లత్రకానపానతః। కాంకాయనేనకథితం శస్త్ర
క్షారాగ్నిభీరుణః॥

తా. కరకబెరడు 5 పలములు మిరియాలు 1 పలము పిప్పళ్ళు 1 పలము మోడి 2 పలములు చెవ్యము 3 పలములు చిత్రమూలము 4 పలములు శొంఠి 5 పలములు యవక్షారము 3 పలములు కందగడ్డ 8 పలములు శుద్ధిచేసిన జీడిగింజలు 8 పలములు యిటువీనినెల్ల దంచిచూర్ణముచేసి బెల్లముగలిపి తొలి అక్షప్రమాణము మాత్రలు చేసి పుల్లనిచల్లతో 1 సంవత్సరమువరకు సేవించుచుండిన అర్శోరోగము హరించు. ఈ యోగమును కాంకాయనుడనువాడు శస్త్రక్షారాగ్ని కర్మలకు భయపడువారి నిమిత్తమైరచించె.

## అర్శోరోగ చికిత్స.

శ్లో॥ అరుష్కరే మూలరోగే చిత్రకం వాప్యరుష్కరమ్॥

తా. చిత్రమూలమునుగాని లేక శుద్ధిచేసిన జీడిగింజనుగాని సేవించిన వేదనతో గూడియుండు అర్శోరోగము హరించు. (లేక నేలగొలిమిడి చూర్ణము 1 భాగము చానమల్లెచూర్ణము 1 భాగము పిప్పళ్ళు ½ భాగము మోడి ½ భాగము యిటుల వీనినెల్ల చేకముచేసి సేవించినను లేక పుల్లకందనునూరి వెన్నలో సేవించినను వేదనతో గూడియుండు అర్శోరోగము హరించు. పథ్యము పుల్లకందవంటకమును భుజింపవలయు మఱియు చానవుల్లెను నేతితో వేయించి దానితోడ కమికదన్నమును భుజింపవలయు.)

### హారిద్రాది తైలము.

శ్లో॥ హారిద్రా నింబపత్రాణి మధుకం నీలముత్పలమ్ ।
తైలమేభి ర్విపక్తవ్యం ముఖపాక హరంపరమ్ ॥

తా. పసపు వేపాకు అతిమధురము నల్లకలువగడ్డ అనువాని కల్కములో తైలముగలిపి కాచి నోటిలో ధరించిన ముఖపాకము హరించును.

### ఖదిరాది ఘుటికలు.

శ్లో॥ ఖదిరస్య తులాంతోయ ద్రోణే పక్త్వాష్ట శేషితే ।
జాతీ కోంశేదు పూగైశ్చ చాతుర్జాత మృగాండజైః ।
పృథక్కర్ష మితైః పిష్టైః ర్శ్లేశయిత్వా చణోపమాః ।
గుటీఃకృత్వా ముఖేధార్యా సానిహం త్యఖిలాన్ గదాన్ ।
జిహ్వోష్ఠ దంతవదన గళతాలు సముద్భవాన్ ॥

తా. 100 పలముల నల్లతుమ్మపట్టను అందొక ద్రోణప్రమాణ ముదకముపోసి యష్టమాంశముగ కషాయముకాచి వడిగట్టి అందు జాపత్రి కర్పూరము మంచివక్క లు లవంగపట్టయేలకులు లవంగపత్రి నాగకేసరములు కస్తూరి వీని చూర్ణము తులమొక్క కర్షప్రమాణము చొప్పునగలిపి సెనగగింజలంత మాత్రలుజేసి నోటిలోనునిచికొని దాహరసమును మ్రింగుచుండిన సర్వముఖరోగములు జిహ్వారోగములు పెదవి రోగములు దంతరోగములు లోదౌడరోగములు హరించు.

### దంతవ్రణ లక్షణము.

శ్లో॥ [చరకే] దంతవ్రణం కపోలోత్థం పూయం స్రవతిసంతతమ్ ।
ఏతద్దోషం సువిజ్ఞాయ తతః కర్మ సమాచరేత్ ॥

తా. చెక్కిట వ్రణముబుట్టి యెల్లపుడు చీముగారుచుండిన దంతవ్రణమని తెలియవలయు. ఈదోషమును బాగుగ నెఱింగి చికిత్సింపవలయు.

### వంధ్యా కర్కోటకీ లేపనము.

శ్లో॥ వంధ్యా కర్కోటకీమూలం గోమయేనసుసంశ్రుతమ్ ।
అర్కదుగ్ధేన సంమిశ్ర్య మాతపో శోషయేత్త్రిధా ।



క్షారార్క దుగ్ధసహితం శోషయే ద్గంధలేపనమ్ ।
కపోల దంతవ్రణకం నాశయే న్నాత్రసంశయః ॥

తా. గొడ్డుకాకరగడ్డను ఆవుపేడతోగండి బిళ్ళలుగకోసి జిల్లేడుపాలతో 3 మార్లు భావనజేసి యెండ నెండించి పిదప పుప్పు జిల్లేడుపాలు వీనితో భావనజేసి మరల నెండించి గంధము దీసి 2 మాసములు లేపనము సేయుచుండిన చెక్కిట జనించిన దంతవ్రణము నిశ్చయముగ మానును.

శ్లో॥ [అన్యశాస్త్రే] గోక్షుర స్వరసం కర్ణే పార్శ్వే దంత వ్రణస్య చ । పూరితం శాంతయేత్యర్థ మిత్యుక్తం మునిపుంగవైః ॥

తా. దంతపార్శ్వమున వ్రణముగలిగిన నా ప్రక్కనుండు చెవిలో పల్లేరు రసమును పిండిన దంతవ్రణము శమించు. (మఱియు పల్లేరురసమును వ్రణముపై 2 దినములు పట్టించి పిదప చేదుబీరవిత్తుల గంధమునుగాని చిత్రమూలగంధమునుగాని లేపనముజేసిన దంతవ్రణము మానును. మఱియు కలిమేశ్వరపుచెక్కగంధమును భక్షణము సేయుచుగాని నే వ్రణముపై లేపనముసేయుచుండిన 2 మాసములలో దంతవ్రణము మానును. పథ్యము—చప్పిడివంటకమును ఆవు పెరుగును భుజింపవలయు. దంతవ్రణములయందు రసకర్పూరమును 2 మాసములు సేవింపుచు చప్పిడివంటకమును భుజింపవలయు.

క॥ తుందిలపుచెక్క ననుములఁ । బొందుగఁ పచనంబుచేసి భుజియింపదగు । న్నందుగను మానిపోవును । దందడి నొప్పించుచున్న దంతవ్రణముల్ ॥

గీ॥ గొడ్డుకాకర చెట్టుల గడ్డనూనె । గూకపాకంబుచేసియుఁ గ్రోలవలయు । సంశయంబేల యిదినిశ్చయమ్ము సుమ్ము । నరులబాధించు దంతవ్రణాలుమాను ॥

గీ॥ రమ్యమైనట్టి నాగసరంపుగడ్డ । వెన్నగూరిచి సేవింప వివిధదంత । వ్రణములన్నియుమాను భూవలయమందుఁ । జిరతరంబుగఁ బథ్యంబు సేయుచున్న ॥

### దంతవ్రణ లక్షణము.

శ్లో॥ [సిద్ధరసార్ణవే] వాతేన దంతచలనం రక్త స్రవణముచ్యతే ।
క్రిమిణా పూయ పీడాచ దంతరోగే తథా భవేత్ ॥

తా. వ్రణమధ్యభాగము మూకుడుయొక్క యాకారముగలదై శతఛిద్రములు గలదై చీమునుగార్చుచు శూల తోడంగూడియుండిన జంతికావ్రణ మనంబడు. ఇదే వీపులో జనించిన రాజవ్రణ మనంబడు.

సీ॥ మహిషోష్ట్రతామ్రమభస్మంబును గరకకాయల మసినూరియు
నలఁదియొకటి॥ సన్నపావలికూర సరవిగాఁ బాకంబు చేసికట్టు
నఁబని చేయునొకటి॥ యుల్లి పాషాణంబు నిలపైడిజాజిని దం
తవ్రణంబుల దాఁపనొకటి। దంతియాకుదెచ్చి ధన్యంబుగా
నూరి కట్టుగట్టినను బోకడచునొకటి। యరయనీవాల్గువిధ
ముల నౌషధముల। వైరిమసిపించుజంతిక వ్రణముకెల్ల।
జగతినింటుకుఁ బ్రతిచెప్ప సాటిలేదు। నరులకెల్లనుమాను
నిర్ణయముగాను ॥

స్నాయుకవ్రణ లక్షణము.

శ్లో॥ దేహేగ్రంధిస్తు సంజాతః పూయంస్రవతి నిత్యశః।
తదేవమునిభిః పూర్వైః స్నాయుక వ్రణముచ్యతే॥

తా. శరీరమున కణతివలె జనించి గట్టిగ చీము నెల్లపుడు గార్చుచుండిన స్నాయుక వ్రణమని పూర్వీకులైన మునులు వచించిరి.

స్నాయుకవ్రణమునకు గంధక తైలము.

శ్లో॥ అధవార్క స్నుహిక్షీరై ర్వస్త్రంలేప్యంతు సప్తధా।
గంధకం నవనీతేన పిష్ట్వావస్త్రంతు లేపయేత్।
తద్వర్తిందీపితాంకుర్యాద్ధ్రుతంధార్యా దధోముఖమ్।
తైలం తత్స్రవతేభాండేగ్రాహ్యం యోగేషు యోజయేత్।
తత్తైలం రసమిశ్రంచ నాగవల్లీ దళేనచ।
భక్షయేత్స్నాయుకంహంతి సర్వవ్రణ హరంస్మృతమ్॥

తా. జమిలివస్త్రమును జిల్లేడుపాలు బొంతజెముడుపాలు అనువానిలో నేడేసి మార్లు దడిపి యెండించి దానియందు శుద్ధిజేసిన గంధకమును వెన్నతో నూరి పట్టించి వత్తిగజుట్టి దీపమునవెలిగించి తల్లక్రిందుగబెట్టి అందు వడిసెడు గంధకతైలమును గాజు గిన్నెలో దీసికొని 2 చిన్నములయెత్తును తమలపాకున జిరిమి దానిపై చిన్నమెత్తు



భక్షించి విడెముసేయువలయు. యిటుల 40 దినములు రేపుమాపు సేయుచుండిన స్నాయుక వ్రణము మొదలైన సర్వ వ్రణములు మానును. (మఱియు స్నాయుక వ్రణమున రసయుబ్బను సగాజేయందగు. (పథ్యముచప్పిడి)

1658

స్నాయుకవ్రణ చికిత్స.

శ్లో॥ పాతాళగరుడీమూలం పిబేత్స్నాయుకనాశనమ్॥

తా. దాసరివేరును నూరి సేవించిన స్నాయుక వ్రణము మానును.

శ్లో॥ [ఆయుర్వేదే] నృమూత్రైః కాంచనీంపిష్ట్వా లేపస్నాయుకజిద్భవేత్। వార్తాకపత్రంనృమూత్రైః పిండంచాశ్వత్థపత్రకే। సంతప్తబంధయేచ్ఛీఘ్రం శమయేత్స్నాయుకంకిల॥

తా. దేవకాంచనపు చెక్కను నరమూత్రముతో నూరి లేపనముజేసినను లేక వంగాకును నరమూత్రముతో నూరి ముద్దజేసి రావి యాకులోనునిచి వెచ్చజేసి గొబ్బున కట్టుగట్టినను స్నాయుక వ్రణము మానును.

స్తనవ్రణ లక్షణము.

శ్లో॥ [సిద్ధరసార్ణవే] వాతేన కఠినంశుక్లం స్తనంభవతి దారుణమ్। పూర్వోక్తేన ప్రలేపేన సుఖోష్ణేన సుఖావహమ్। పైత్త్యాధిక్యే స్తనేరోగే పీడా భవతిదారుణా। మూలేనకరవీరస్య శీతతోయేనపేషయేత్। స్తనమాలేపయేత్తేన సుఖమాప్నోతితత్క్షణాత్। శ్వయథుశ్శ్యామ వర్ణశ్చ స్తనశ్చైవకఫాధికే। మధుయష్టింకఫేశోణైః పిష్ట్వాలేపే సుఖావహమ్। సర్వేషాం స్తనరోగాణాం రక్తమోక్షః ప్రశస్యతే॥

తా. కఠినముగ తెల్లగ చూచుటకు భయంకరముగ నుండిన వాతజ స్తనవ్రణమని తెలియవలయు. దీనియందు పూర్వోక్త లేపనమును సుఖోష్ణముగ జేసిన మానును. స్తనమున కడుపీడగలిగి వ్రణమెత్తునై యుండిన పిత్తజ స్తన వ్రణమని తెలియవలయు. దీనియందు గన్నేరువేళ్ళను శీతోదకముతో నూరి లేపనము జేసిన తక్షణమున మానును.

# వైద్యగ్రంథములు.

| | |
|---|---|
| వైద్యచింతామణి 2 వాల్యములు తె. తా. గ్లేసుకాగితములపై అచ్చొత్తించి కలికోమీదుగ ప్రింటుచేసి తయారుచేయబడిన మేలుప్రతి | 8-0-0 |
| బసవరాజీయము తె. తా. చక్కగ ముద్రించిన మేలుప్రతి బైండుగిల్టు పేరు వేయబడినది | 7-0-0 |
| అష్టాంగహృదయము వాగ్భటము సూత్రస్థానము తె. తా. | 6-0-0 |
| ,, చికిత్సాస్థానం | 6-0-0 |
| అశ్వవైద్యశాస్త్రము | 2-8-0 |
| అనుపానమంజరి | 0-8-0 |
| అనుపానరత్నాకరము సాదాప్రతి | 0-12-0 |
| ,, మేలుప్రతి | 1-0-0 |
| అనుపానతరంగిణి తె. తా. | 0-12-0 |
| సద్వైద్యజీవనము అను లోలంబరాజీయము | 0-8-0 |
| చికిత్సారత్నము | 1-4-0 |
| చికిత్సాసారము | 2-8-0 |
| మానవధర్మ చంద్రిక | 2-0-0 |
| మాధవ నిదానము | 2-8-0 |
| మద్భస్మపాకావళి | 0-8-0 |
| సుశ్రుత శారీరస్థానము | 2-8-0 |
| శార్ఙ్గధర సంహిత | 3-0-0 |
| వైద్యామృతము | 1-4-0 |
| సర్వౌషధి గుణకల్పము | 2-8-0 |
| వాజీకరణకల్పగ్రంథము | 1-8-0 |
| కాలజ్ఞానము | 0-4-0 |
| ధన్వంతరి నిఘంటువు | 2-8-0 |

| | |
|---|---|
| గుణపాఠము తె. తా. సాదాప్రతి | 2-8-0 |
| ,, మేలుప్రతి | 3-0-0 |
| నాడీసూత్రమాల | 0-4-0 |
| నాడీజ్ఞానము | 0-3-0 |
| నాడీనిదానము తా॥ | 0-4-0 |
| నాడీవిజ్ఞానము | 0-4-0 |
| మద్రనిఘంటువు | 0-8-0 |
| వైద్యశతశ్లోకి మేలుప్రతి | 0-6-0 |
| వ్యాసప్రోక్త వైద్యము | 1-8-0 |
| అగస్త్యప్రోక్త వైద్యము | 1-8-0 |
| వశిష్టప్రోక్త వైద్యము | 1-8-0 |
| గదనిగ్రహము సోఢలకృతం | 2-8-0 |
| కుమారతంత్రము రావణకృతము | 0-6-0 |
| భేషజకల్పము | 0-6-0 |
| చక్రదత్త | 3-12-0 |
| రాజమార్తాండము | 0-10-0 |
| అజీర్ణమంజరి | 0-4-0 |
| విష వైద్యచింతామణి | 2-0-0 |
| రసయోగ రత్నాకరం | 0-12-0 |
| బృహద్వైద్యరత్నాకరం | 2-8-0 |
| వృక్షాయుర్వేదము | 0-4-0 |
| టీకా చెట్లవైద్యము | 0-2-0 |
| ధన్వంతరి విజయము | 0-8-0 |
| నేత్రదర్పణము | 0-8-0 |
| వ్రణచికిత్స | 0-8-0 |
| దంతశోధని | 0-6-0 |
| వైద్యప్రస్తారము | 0-8-0 |
| మలయాళమంత్రరాజీయము 2 భాగములు మంత్రయంత్రములు గలది | 1-12-0 |



| | |
|---|---|
| ఆరోగ్యదర్పణము | 0-4-0 |
| యూనానివైద్యామృతము | 0-12-0 |
| ధన్వంతరి వైద్యచికిత్సాసారము | 0-12-0 |
| రసమూలికా మర్మశాస్త్రమను సిద్ధమూలికారహస్యము మంత్రయంత్రములు గలది | 1-0-0 |
| రసప్రదీపిక తెనుగు తాత్పర్యము | 0-12-0 |
| రాజయోగరత్నాకరము తాత్పర్యము దళసరి కాలికో | 2-0-0 |
| హఠయోగప్రదీపిక 128 యోగాసన పటములతో దళసరి కాలికో | 2-8-0 |
| యోగవిద్య పటములతో దళసరి | 0-4-0 |
| ఉపనిషత్సారరత్నావళి తాత్పర్యము | 0-8-0 |
| పాండవగీతలు | 0-3-0 |
| గురుగీతలు పద్యం | 0-3-0 |
| నరసింహదాసు పద్యము | 0-4-0 |
| వేమనపద్యం 1800 | 0-12-0 |
| వేమనపద్యంసాధారణప్రతి 1000 | 0-2-0 |
| వేమనపద్యం 500 తాత్పర్యము | 0-14-0 |
| వేదాంత భక్తిమార్గకీర్తనలు | 0-[illegible]-0 |
| వేదాంత తమోభాస్కరము తాత్పర్యము | 1-4-0 |
| డిటో గ్లేసు కాలికో | 2-0-0 |
| ధ్యానామృతము | 0-1-0 |
| వేమనపద్య రహస్యార్థ తాత్పర్యబోధిని 1 భాగము | 1-0-0 |
| ,, 2 భాగము | 1-0-0 |
| సాందీపకృష్ణ సంవాద అఖండపరిపూర్ణతము | 0-4-0 |
| తువ్వపల్లె నరసయోగి శతకము | 0-4-0 |
| బ్రహ్మంగారినాటకము | 0-11-0 |
| బ్రహ్మయజ్ఞోపవీతబోధ | 0-1-0 |
| రాజయోగసారము ద్విపద | 0-1-0 |
| ఆత్మలింగశతకము | 0-1-0 |

| | |
|---|---|
| పరమార్థసారం పద్యము | 0-2-0 |
| శివమాహాత్మ్యము శ్లోకం తాత్పర్యం | 0-8-0 |
| నిత్యానందదీపిక వచనము | 0-1-0 |
| జ్ఞానమంజరి | 0-1-0 |
| పంచదశీప్రకరణార్థసారసంగ్రహము దళసరి కాలికో | 1-0-0 |
| ముముక్షుపడి- తిరుమంత్రార్థము తాత్పర్యసహితము | 0-8-0 |
| చిత్తూరుజిల్లాతీర్పు | 0-4-0 |
| యడ్లరామదాసుచరిత్రము | 0-3-0 |
| అజ్ఞానాంధకారసూర్యోదయము | 0-8-0 |
| శ్రీయోగవాసిష్ఠసారము | 0-8-0 |
| జీవప్రబోధామృతం | 0-4-0 |
| వేదతత్త్వనిరూపణము | 0-4-0 |
| సిద్ధాంతబిందు | 0-2-0 |
| పాండురంగమాహాత్మ్యం తెలుగుపద్యం తెనాలికవి దళసరికలికో | 2-0-0 |
| సుజ్ఞానరత్నావళికీర్తనలు | 0-6-0 |
| అనంతోపనిషత్తు తాత్పర్యము | 0-5-0 |
| గురుగీతాసారం తాత్పర్యము | 3-0-0 |
| జ్ఞానవాశిష్ఠము వచనము | 5-0-0 |
| బ్రహ్మసూత్రం టీకాతాత్పర్యము | 2-8-0 |
| బ్రహ్మసూత్ర రహస్యము | 0-5-0 |
| రామకృష్ణ పరమహంస ఉపదేశవాక్యములు | 0-12-0 |
| మోహకాంతచిద్విలాసము | 0-4-0 |
| వేమనార్యునిపద్యపదార్థము | 0-4-0 |
| పరతత్త్వప్రకాశిక | 0-12-0 |
| నిర్గుణాత్మజ్ఞానసంయోగ కందార్థరత్నావళి అచలప్రబోధము | 0-6-0 |
| శ్రీవేమనజ్ఞాన పంచపద్యరత్నములు | 0-2-0 |
| వేదాంతరహస్యబోధిని | 0-2-0 |
| భ్రమభంజని | 0-2-0 |
| సకలతత్త్వార్థ దర్పణవచనము | 1-0-0 |

| | |
|---|---|
| కాలజ్ఞానతత్వము. | 0-2-0 |
| ఆత్మబోధామృతరసం వచనము | 0-8-0 |
| శ్రీకృష్ణామృతబోధయను పండ్రెండు రాజులకథలు | 0-12-0 |
| శ్రీ సీతారామాభ్యుదయంబను బదునాలు రాజులకథలు | 0-12-0 |
| శంకరగీతాభాష్యం సవ్యాఖ్యానం | 1-0-0 |
| రామానుజగీతాభాష్యం | 1-0-0 |
| ఖచరదర్పణము వ్యాఖ్యాసహిత | 0-4-0 |
| అపరోక్షానుభూతి తాత్పర్యము సాధారణ ప్రతి | 0-4-0 |
| అచలాంతరార్థ ప్రశంస | 0-4-0 |
| పుత్రేషణత్యాగోపాయము | 0-3-0 |
| వర్ణాశ్రమ తత్వబోధము | 0-6-0 |
| భక్తదూషణ నిరసనము | 0-2-0 |
| విగ్రహార్చన సిద్ధాంతచంద్రికవచనము | 0-4-0 |
| వేదాంతతత్వరహస్యకీర్తన | 0-4-0 |
| ఆత్మబోధ వివరణం సటీకా | 0-4-0 |
| ఉత్తరగీతసటీక | 0-12-0 |
| శ్రీశుకబ్రహ్మకైవల్యను శుకమహాఋషిచరిత్ర వచనము | 0-12-0 |
| ఆంధ్రపంచీకరణము | 0-3-0 |
| అచలగ్రంథము | 0-12-0 |
| ముక్తిప్రదాయినియను గురుశిష్యసంవాదము | 0-8-0 |
| బ్రహ్మజ్ఞాన చంద్రోదయము | 0-8-0 |
| ఆత్మానంద అనుభవామృత తత్వకీర్తనలు | 0-8-0 |
| బ్రహ్మజ్ఞానచింతామణియను సుగుణాకరమహారాజు చరిత్ర | 0-8-0 |

| | |
|---|---|
| పరబ్రహ్మానంద బోధము | 0-2-0 |
| వేదాంతరహస్య దర్పణమను నూతన విచిత్ర పతివ్రతల కథలు | 0-10-0 |
| వేదాంతవార్తికము | 0-8-0 |
| త్రికాల సందర్శిని ద్విపద | 0-8-0 |
| అచల శతక రత్నావళీ పద్యము | 0-10-0 |
| గోష్టీవనమాహాత్మ్యం | 0-10-0 |
| శ్రీవచన భూషణము | 0-12-0 |
| సీతారామాంజనేయసంవాదం ప్రతిపదటీకా తాత్పర్య విశేషార్థ సహితము రాయల్ సైజు సాదా ప్రతి | 2-8-0 |
| ,, దళసరి కాలికి | 3-4-0 |
| వేదాంతచంద్రిక | 0-8-0 |
| కైవల్యనవనీతము తాత్ప 1 భాగము | 2-8-0 |
| ,, 2 భాగము | 2-0-0 |
| పైరెండుభాగములు ఒకచేబైండుది | 4-0-0 |
| దృగ్దృశ్య వివేకం తాత్పర్యము | 0-10-0 |
| రామస్తవరాజము | 0-2-0 |
| ప్రభులింగలీల | 0-8-0 |
| గుప్తపురాణబోధిని | 0-5-0 |
| శ్రీవిద్యావిద్యాతీతబోధిని | 0-3-0 |
| మారీమహామ్మారీవిలాసము | 0-2-0 |
| శ్రీమద్భాగవత గుప్తము | 0-3- |
| స్వాశనబోధిని | 0-4-0 |
| అబద్ధమాడుట | 0-4-0 |
| బ్రహ్మవిద్యావిలాసము ఆంధ్రతాత్పర్యము | 1-0-0 |
| యోగీశ్వరవిలాసం ద్విపద | 0-1-0 |
| దశవింశతితత్వశంకార్థము | 0-1-0 |
| నాగభూషణతత్వరహస్యం | 0-1-0 |

వెస్టు వార్డు అండు కంపెని,

చాకలపేట, మదరాసు

